**కథ**

# కోరుకున్న మలుపు

అడుగడుక్కీ ఒక మలుపు...
మలుపు మలుపుకీ ఒక కొత్త అందం...
అలాంటి కొండ దారిపై ద- రాబోయే మలుపులో ఎదురయ్యే అందాల గురించి తీయతీయగా ఊహించుకుంటూ ముందు ముందుకు సాగిపోయే నిరంతర పథికుడుగా ఉండాలి ఒక ఆంగ్లకవి ఆకాంక్ష.

కానీ- అడుగడుక్కీ ఒక మలుపు- మలుపు మలుపుకీ ఒక ఎడ్వెంచర్‌తో జీవితం కొనసాగాలి మనీషా కోరిక. కానీ ఆమె జీవితంలో మలుపులూ లేవు సాహసాలూ లేవు. ఆమె సమస్యల కోసం ఉత్కంఠగా ఎదురుచూడడం – ఆ సమస్యలేమో గుమ్మం వరకూ వచ్చి హఠాత్తుగా వెనుదిరిగి పోవడం!

అందుకు ఒకే కారణం- ఆమె లక్ష్మీపతిగారి ఏకైక పుత్రిక. తల్లిలేని పిల్ల కావడమే! డాడీతో తగవు పెట్టుకుని సమస్యలు సృష్టించాలని ఆమె చేసిన ప్రయత్నాలన్నీ వేస్ట్!

మొదట మెడిసిన్ చదువుతానంది. నానా తంటాలు పడి డాడీ సీటు సంపాదిస్తే చదవను పొమ్మంది. కర్మ! ఆయనకు కోపం రాలేదు! సమ్మర్‌లో ఊటీ ప్రయాణానికి ఏర్పాట్లన్నీ పూర్తయ్యాక ఊటీ వద్దు. కాశ్మీర్ అంది. చివరి నిముషంలో అదీ వద్దని సింగపూర్ అంది. కర్మ! కర్మ! ఆ మహానుభావుడికి కోపం రాలేదు!

ఆయనకు కోపం తెప్పించడానికి ఏరి కోరి అనంత దరిద్రుడ్ని ప్రేమించి, ఆయనకు తెలిసేటట్టు విచ్చలవిడిగా తిరిగినా ఆయనకు కోపం రాలేదు!

మనీషా ఒళ్లు మండి- "తండ్రి అనేవాడు అరుస్తూ ఉండాలి. పిల్లల్ని తంతూ ఉండాలి కానీ వాళ్ల చేతిలో కీలు బొమ్మలాగ ఆడకూడదు" అని హెచ్చరించింది.

ఆయన నవ్వేశాడు. మనీషా ఆడింది ఆట. పాడింది పాట. అందుక్కారణం- మనీషా పుట్టిన తర్వాతనే ఆయన దశ తిరిగి లక్షాధికారి,- కోటీశ్వరుడయ్యాడు. ఆయన వెంటనే పెళ్లికి ఒప్పుకోవడంతో – అదిగో మనీషా పెళ్ళికూతురు గెటప్‌లో – ఫ్రెండ్స్ వేళాకోళాలు భరిస్తూ- పెళ్లి పీటలమీద కూర్చునే ఘడియ కోసం ఎదురుచూస్తోంది.

అదేం ఖర్మమో గాని, అర్ధరాత్రి పన్నెండు గంటలకే ఆమెకు అలంకరణలన్నీ చేసి పిలిచేవరకూ ముహూర్తానికి రావద్దన్నారు. మాలిని, మాలిక, హారికల జోక్స్ విని, వినీ విసిగిపోయింది మనీషా. పందిట్లో పాటలుగాని దూరం నుంచి తెరలు తెరలుగా వినిపిస్తున్న నవ్వులుగాని చివరకు ఎదురుగా వున్న నిలువుటద్దంగాని ఆమె మనస్సును ఆకట్టుకోవడం లేదు. ఆమె ఆలోచిస్తోంది.

అడుగడుక్కీ ఒక థ్రిల్ - వివాహజీవితంలోనైనా నెరవేరుతుందాని! నువ్వెంత అంటే యూ షటప్ మచ్ అంటూ పోట్లాడాలని కోరిక. పోట్లాడి, పోట్లాడి చివరకు సారీ చెప్పుకుని పడీపడీ నవ్వుకోవాలి! ఆమెతో ఎవ్వరూ పెట్టుకోలేదింతవరకూ ఆమె జీవిత 'మారుతి' డ్రైవర్ సీటులో కూర్చోబోయే ఆ అనంతుడైనా అందుకు సాహసిస్తాడా! లేక - తంతే తంజావూర్‌లో పడినందుకు తెగ మురిసి పోయేవాడిలా వారెడు సంతోషిస్తాడే! పెళ్లి ఏర్పాట్లన్నీ ఏ సమస్యా లేకుండా చకచకా జరిగిపోతున్నాయి.

సాంబారులో చచ్చిన ఈగ కనిపించినందుకు కాబోయే మామగారు నానా హంగామా చేయకూడదా! మర్యాదలు సరిగా జరగడంలేదని అనంత్ బ్రేక్ డాన్స్ చేయకూడదా! ఏదో గందరగోళ జరిగి అందరూ అరుచుకుంటూ వుంటే ఎంత బాగుండును!

మనీషా ఆలోచిస్తున్నా ఆమె కళ్లు మాత్రం ప్రియసఖి మంజుల కోసం వెదుకుతూనే వున్నాయి. తన ఫ్రెండ్స్ అందరు వచ్చారు, మంజుల తప్ప. ఆమె ఎందుకని రాలేదు?

పంతులుగారు రమ్మంటున్నారంటూ అమ్మలక్కలు బిలబిలా వచ్చారు. ఒక్క నిమిషంలో వస్తానంటూ వాళ్లని పంపించేసిన మనీషా నూతన జీవితం లోనికి ప్రవేశించడానికి మానసికంగా సిద్ధం అవుతుండగా – అప్పుడొచ్చింది మంజుల

ఆమె వచ్చినందుకు హర్షాతిరేకంతో ఫ్రెండ్స్ అరిచిన అరుపులు అంతలోనే ఆగిపోయాయి. పుట్టెడు దుఃఖాన్ని మింగుతున్న దానిలా కనిపించింది మంజుల.

"నీకేమయిందే!" ఆత్రంగా అడిగారందరూ.

హ్యాండ్ బ్యాగ్‌లోంచి కొన్ని ఉత్తరాలు తీసి మనీషాకిచ్చింది మంజుల మౌనంగా.

ప్రేమ లేఖలు!

ఈనాటి పెళ్లికొడుకు అనంత్ – మంజులకు రాసిన ప్రేమలేఖలు! రాజమండ్రిలో మంజులతో ప్రేమకలాపాలు సాగిస్తూ, కాకినాడలో తనను వివాహం చేసుకునేపాటి ధైర్యం ఉందా అనంత్‌కు! అని ఆశ్చర్యపోయింది మనీషా.

నాలుగైదు రోజులు ముందుగా వచ్చి చెప్పి వుంటే అప్పుడేదైనా చేయడానికి వీలయ్యేది. ఇప్పుడా రావడం! అని గట్టిగా మందలించారు ఫ్రెండ్స్.

"ఫ్రెండ్‌కి ద్రోహం చేయకూడదనీ, నా ప్రేమను త్యాగం చేయాలనీ భావించి మౌనం వహించాను. కాని నావల్ల కావడం లేదు. ఇప్పుడేం చేయమంటావో చెప్పు... గర్భవతిని!" అని మనీషా చేతులు పట్టుకుని వలవలా ఏడ్చేసింది మంజుల.

పోయి గంగలో దూకు అందామనిపించింది మనీషాకు. కాని ఆమె అలా అంటే నిజంగానే గంగలో కాకపోయినా గోదావరిలో దూకేసేటట్టుంది మంజుల! మరి ఇప్పుడు తనేం చేయాలి! సమస్యల కోసం ఆవురావురుమని ఎదురుచూసిన మనీషాకు గట్టి సమస్యే ఎదురైంది!

ముహూర్తం సమీపిస్తోందని పంతులుగారు కంగారు పెట్టడంతో మనీషాని తీసుకురావడానికి ఆమె గదిలోకి వెళ్లింది ఎస్పీగారి భార్య.

"సెక్యూరిటీ గార్డ్ కోసం ఎదురుచూస్తున్నా!" జోక్ చేసింది మనీషా.

"నేనే సెక్యూరిటీ గార్డ్! పద పద! పెళ్లి కొడుకు పీటలమీద నిద్ర పోయేట్టున్నాడు" అందామె.

"బాత్‌రూంలోకి వెళ్లాలి! ఓ పది నిమిషాలు గ్రహాల్ని కంట్రోల్ చేయమని చెప్పండి మాడమ్! వచ్చేస్తున్నా" అంది మనీషా.

★★★

సరిగా పది నిమిషాల్లో- ధగధగ మెరిసిపోతున్న జరీ పట్టుచీరలో మేలి ముసుగు ధరించి, తల వంచుకుని -ఫ్రెండ్స్ నడిపించుకురాగా రాయంచలా వచ్చింది పెళ్లికూతురు. భజంత్రీలు ఒక్కసారిగా మోగాయి. పంతులుగారు మంత్రాలు గణగణలాడిస్తూ వుండగా పీటలమీద తల వంచుకుని కూర్చుంది పెళ్లికూతురు.

ముసుగు కొద్దిగా తొలగించి ఆమె నెత్తిమీద బెల్లం, జీలకర్ర అద్దాడు అనంత్.

సూత్రధారణ జరిగాక – పెళ్ళికూతురు తల ఎత్తింది.

"మోసం! దగా! ఈమె నారాయణరావుగారి అమ్మాయి కాదు!" చటుక్కున లేచి నిలుచుని అరిచాడు పెళ్ళికొడుకు అనంత్.

నిజమే. ఆమె మనీషా కాదు!

ఆహుతులంతా నిర్ఘాంతపోయి బొమ్మల్లా నిలబడిపోయారు. కొందరు గుసగుసలాడుతున్నారు.

కోటీశ్వరుడైతే అవుగాక, నారాయణరావు- యింత మంది ఎదుట మోసానికి తెగబడతాడా! అని. సాక్షాత్తూ ఆ నారాయణరావుకే దిగ్భ్రాంతిగా వుంది. ఆడింది ఆట, పాడింది పాటగా అల్లారు ముద్దుగా అమ్మాయిని పెంచినందుకు ఎంత క్రూరమైన జోక్ చేసింది! ఎంత తలవంపులు తెచ్చింది!

ఆయన హృదయం కుతకుతలాడిపోతోంది.

అందరూ విస్మయంగా చూస్తూ వుండగా యువరాణిలా ఠీవిగా నడుస్తూ వివాహ వేదిక వద్దకొచ్చింది మనీషా.

"అదిగో... అదిగో.. ఆ అమ్మాయే నారాయణరావు గారి అమ్మాయి! ఆ అమ్మాయినే నేను పెళ్లిచేసుకోవాలనుకున్నాను. వేరొక అమ్మాయిని కట్టబెట్టారు! మోసం! దగా!" రొప్పుతున్నాడు అనంత్.

"ఏమయ్యా! ఇంత మోసమా?! నీకు డబ్బుంటే మాకు మానం, మర్యాద వున్నాయ్. చూడు నిన్నేం చేస్తానో! పోలీస్ రిపోర్ట్ ఇస్తా! కోర్టు కీడుస్తా!" పెళ్లికొడుకు తండ్రి హోదాలో వీరంగం మొదలుపెట్టాడు వీరయ్య.

"ఇక్కడే ఎస్పీగారున్నారు. రిపోర్ట్ చేయండి!" ఖంగుమంది మనీషా స్వరం.

ఎస్పీ వేదిక వద్దకొచ్చాడు. ఆయన వెనుక ఇన్స్పె

క్రరూ-

అంత వరకూ శరభ, శరభ అ ూ వీరంగం ఆడిన వీరయ్య- ఎస్పీని చూడగానే ప్లేటు ఫిరాయించి -స్వాగతం దొరా, సుస్వాగతం అ ూ భరత నాట్యం మొదలుపెట్టాడు. సినిమా చూస్తున ట్టు వుండిపోయారు ఆహూతులు.

''నీళ్లు నములుతారేం! పోర్ట్ చేయండి'' గద్దించింది మనీషా. వీ య్య మాట్లాడలేదు. ''పోనీ నన్ను రిపోర్ట్ యమంటారా? సరే...ఎస్పీగారూ! న పెళ్లి చేసుకోవాలని ఉబలాటపడిన ఈ పె మనిషి -ఇంతకు ముందే ఇదిగో ఈ అమ్మా కి మన సిచ్చి అవసరం తీరాక ట్రాక్ మార్చి వెంట పడ్డాడు. ఈ అమ్మాయిని గర తిని చేసింది ఈ మహానుభావుడే! ఇ డు చెప్పండి, ఎవరు ఎవర్ని సం చేశారు?''

కొడుకు చేసిన ఘనకార్యం గ ంచి తెలియని వీరయ్య నోరెళ్లబెట్టి చ స్తూ ఉండిపోయాడు. ఆయన జు చూస్తోంటే భలే థ్రిల్‌గా అనిపిం ంది మనీషాకు.

''ఇన్‌స్పెక్టర్! తండ్రీ కొడు ల్ని అరెస్ట్ చేయండి'' గర్జించాడు ఎస్పీ.

భడేల్‌మని ఎస్పీ కాళ్లమీద ప డు వీరయ్య.

శ్రీశ్రీశ్రీ పెళ్ళికొడుకులుంగారు టల మీద కూలబడ్డాడు.

''భజంత్రీలూ వాయించండి!' టేప్ రికార్డర్ ఆన్ చేసినట్టు రక్కున అం తున్నాడు పంతులుగారు.


పెళ్లికార్యక్రమం పూర్తయ్యా మంజుల - అత్తమామలకు కాక- ముందుగా మనీషాకు పాదాభివందనం చేసింది. ఏ సెంటిమెంటూ లేనట్టు కనిపించే మనీషా గుండె గొంతుకలోకి వచ్చింది. నోటమాట రాలేదు. కన్నీళ్లు బికాయి.

కానీ అంతలోనే ఏదో పెద్దరికం, ఏదో బాధ్యత ఆమెను ఆవహించినట్టు అయింది. కన్నీళ్లు డుచుకుని స్నేహితురాల్ని హృదయానికి హత్తుకుంది.

''మంజూ! నీ పెళ్లితో నా బాధ్య తీరిపోలేదు. అత్తవారింటిలో నిన్నెవరు బాధించినా నా క కార్డు ముక్క రాయి. తర్వాత సంగతి నేను చూసు ంటా'' అంది భరోసాగా.

పెళ్లి అయిపోయింది. ఎవరిళ్లకు వాళ్లు వెళ్లిపోయారు.

ండ్స్ అంతా మనీషా చుట్టూ చేరారు. వాళ్లకి ఇదం కథలాగ, కలలాగ వుంది. అద్భుతాలూ, సాహసాలూ- మనీషాకే సాధ్యం, ఆమె ధైర్యసాహసాల్ని అందరూ పొగిడేశారు.



''హిట్లరవే నువ్వు!'' అంది మాలిని.

''కాదు- హిట్లరిణి!'' సవరించింది మాలిక.

కబుర్లు చెప్పుకుంటూ అందరూ నిద్రలోకి జారిపోయినా మనీషాకు నిద్రపట్టలేదు. ప్రక్కగదిలో డాడీ కూడా నిద్రపోయినట్టు లేదు.

నిశ్శబ్దంగా ఆ గదిలోకి వెళ్లింది మనీషా.

కిటికీ పద్ద నిలబడి ఆకాశంలోకి చూస్తున్నాడు నారాయణరావు.

ఆకాశం పూర్ణగర్భలాగ పాలిపోయి భారంగా వుంది. చలిచలిగా సన్ననిగాలి...

తండ్రి ప్రక్కన నిల్చుంది మనీష.

''తల్లి లేని పిల్లవు. నిన్ను నేను సరిగా పెంచానా. లేదా అన్న అనుమానం కలుగుతోందిరా నాకిప్పుడు'' అన్నాడు గంభీరంగా. కూతురు వేసిన క్రూరమైన జోక్ నుంచి ఆయన హృదయమింకా తేరుకోలేదు.

''మీరు నన్ను సరిగానే పెంచారు డాడీ! నేనే సరిగా పెరగలేదు'' అంది మృదువుగా.

ఎప్పుడూ అల్లరిగా వినిపించే ఆమె స్వరంలో యిప్పుడు మార్దవం! ఆత్మీయత! ఆశ్చర్యంగా చూశాడాయన- కొత్త వ్యక్తిని చూస్తున్నట్టు!

''నిజమే డాడీ! నా ఫ్రెండ్స్ నన్ను హిట్లర్ అన్నారు. నిజానికి హిట్లర్ పుట్టుకతో సాహసి కాడు. క్రూరుడూ కాదు. అయితే చుట్టూ వున్న పిరికితనం, స్నేహితుల పొగడ్తలూ అతడినొక తెంపరిగా మార్చాయి. ప్రతిఘటనలేని తెంపరితనం -పెరిగి, పెరిగి క్రూరత్వంగా మారింది. హిట్లర్ పుట్టలేదు! తయారయ్యాడు! పొగిడే వాళ్లేగాక మందలించి అదుపాజ్ఞలలో పెట్టే వాళ్లు లేక నేనూ తెంపరిగా తయారయ్యాను. అల్లరి చిల్లరిగా తిరిగాను. థ్రిల్ కోసం బరితెగించాను. కాని ఆ తెంపరితనాన్ని, తెగువనూ ఒక మంచి పని కోసం వినియోగిస్తే ఎంత హాయిగా, ఎంత థ్రిల్‌గా వుంటుందో యిప్పుడే తెలిసింది. హిట్లర్ తన తెగువను దుష్కార్యాలకు వినియోగించి చరిత్ర హీనుడయ్యాడు. కాని నేను నా తెగువను ఈ క్షణం నుంచి సత్కార్యాలకు వినియోగించి మంచి హిట్లరిణి అనిపించుకుంటా. చరిత్ర సృష్టిస్తా! ప్రామిస్!'' అంది ఆత్మవిశ్వాసంతో.

ఒక్కరోజులో ఆకాశం ఎత్తుకి ఎదిగిపోయిన కూతుర్ని చూస్తూ ఉండిపోయాడాయన. ఆమె ఆకాశం వేపు చూస్తోంది.

అప్పుడే ఆకాశం వెలుగుని ప్రసవిస్తోంది. నవశకాన్ని ఆహ్వానిస్తున్నట్టు ఒంటరి కోకిల కుహూకుహూ రావాలు చేస్తోంది.

★

**ప్రఫుల్ల చంద్ర**